# అధైర్యపడకండి..

## స్వయంగా భోజనాలు వడ్డించి అక్కడ ఉన్న వారితో కలిసి భోజనం చేసిన చైర్ పర్సన్

- అన్ని సౌకర్యాలతో పునరావాస కేంద్రం ఏర్పాటు
- పాత కొత్తగూడెంలోని శిథిలావస్థలో ఉన్న 35 పైగా కుటుంబాలకు ఆసరా..
- పునరావాస కేంద్రాన్ని తనిఖీ చేసిన చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ
- నిరుపేద లబ్దిదారులకు ప్రభుత్వం చేపట్టే ఇళ్ల నిర్మాణంలో నా వంతుగా కృషి చేస్తా
- సౌకర్యాలు కల్పించడలో ఎటువంటి అలసత్వం చేయరాదు
- కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ



**శామ్, జూలై25(కెరటం ప్రతినిధి)**

భారీ వర్షాల నేపథ్యంలో శిథిలావస్థకు చేరిన ఇండ్లలో ఉంటున్న వారు అధైర్యపడకండి.. ఉంటామని, అన్ని సౌకర్యాలతో పునరావాస కేంద్రం ఏర్పాటు చేశామని, పాత కొత్తగూడెంలోని శిథిలావస్థలో ఉన్న 35 పైగా కుటుంబాలకు ఆసరా కల్పించామని, నిరుపేద లబ్దిదారులకు ప్రభుత్వం చేపట్టే ఇళ్ల నిర్మాణంలో తన వంతుగా కృషి చేస్తానని, పునరావాస కేంద్రంలో సౌకర్యాలు కల్పించడలో సిబ్బంది ఎటువంటి అలసత్వం చేయరాదని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ అన్నారు. కొత్తగూడెం శాశనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా ఆదేశానుసారం గత పదిరోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు పాత కొత్తగూడెంలోని శిథిలావస్థలో ఉన్న దాదాపుగా 35కు పైగా కుటుంబాల వారికి స్థానిక పాత కొత్తగూడెంలో ఉన్న తెలంగాణ స్కూల్ నందు పునరావాస కేంద్రాన్ని అన్ని సౌకర్యాలతో కొత్తగూడెం మునిసిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. అట్టి పునరావాస కేంద్రాన్ని చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అక్కడ ఉన్నటువంటి కుటుంబాలతో సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. స్వయంగా వారే భోజనాలు వడ్డించి అక్కడ ఉన్నటువంటి కుటుంబాలతో వారు కలిసి భోజనం చేశారు. అదేవిధంగా వైద్య సిబ్బందితో కూడా మాట్లాడి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా వారికి అందుబాటులో ఉండాలని తెలిపారు. మునిసిపల్ అధికారులు కానీ పారిశుద్ధ్య సిబ్బంది కానీ వారికి సౌకర్యాలు కల్పించడలో ఎటువంటి అలసత్వం చేయరాదని ఆదేశించారు. ప్రభుత్వం ప్రకటించనున్న ఇళ్ల నిర్మాణంలో శిథిలావస్థలో ఇల్లులు ఉన్న నిరుపేద లబ్దిదారులకు వచ్చేవిధంగా నా వంతుగా కృషి చేస్తానని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీతో పాటుగా స్థానిక కౌన్సిలర్ కొడగాని పరమేష్ యాదవ్, మరియు కౌన్సిలర్లు కోలాపురి ధర్మరాజు, వేముల ప్రసాద్, అంబుల వేణుగోపాల్, రుక్మాంగధర్ బండారీ పాల్గొన్నారు.





# లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం..

- చుంచుపల్లి మండల రెవెన్యూ అధికారి కృష్ణ ప్రసాద్
- చుంచుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటిన కృష్ణ ప్రసాద్

**శామ్, జూలై25(కెరటం ప్రతినిధి)**




లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని చుంచుపల్లి మండల రెవెన్యూ అధికారి కృష్ణ ప్రసాద్ అన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ ఇచ్చిన పర్యావరణ పరిరక్షణ వారం పిలుపులో బాగంగా రెండవ రోజు కార్యక్రమం మంగళవారం సాయంత్రం చుంచుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చుంచుపల్లి మండల రెవెన్యూ అధికారి కృష్ణ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా షేక్ దస్తగిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో లయన్స్ క్లబ్ చేస్తున్న విస్తృత సేవలను కృష్ణ ప్రసాద్ కొనియాడారు. పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్న లయన్స్ కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంఛార్జి హెచ్ఎం తబితా సంధ్యరాణి, రీజినల్ ఛైర్మెన్ గబ్బెట రాజన్న, లయన్స్ మోరిసెట్టీ మోహనరావు, కూర శ్రీధర్, పల్లపోతు శ్రీనివాస్, షేక్ దస్తగిరి, లగడపాటి రమేష్, చెరుకు శ్రీనివాస్, సక్రు, మన్నెం జవహర్ రెడ్డి, కొయ్యడ నగేష్, మొక్కల రాజశేఖర్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.




# రక్షణపై పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టాలి

## సెంట్రల్ జోన్ హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ భూషణ్ ప్రసాద్ సింగ్




**శామ్, జూలై25(కెరటం ప్రతినిధి)**

18వ ఏరియా లెవెల్ త్రేపాక్షిక భద్రత సమావేశం ఆర్‌సిఓఏ క్లబ్ రుద్రంపూర్ కొత్తగూడెం ఏరియా నందు మంగళవారం సెంట్రల్ జోన్ హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (డివైడిజిఎంఎస్) భూషణ్ ప్రసాద్ సింగ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా గని ప్రమాదాలలో మరణించిన ఉద్యోగుల ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. రక్షణ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం గత రక్షణ త్రైపాక్షిక సమావేశంలో ప్రతిపాదించిన తీర్మానాలు, అమలైన అంశాలపై సమీక్షించారు. రక్షణ చర్యలు ప్రమాదాలు నివారణకు తీసుకుంటున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. డివైడిజిఎంఎస్ రక్షణను మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేశారు. రక్షణపై పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టిన తర్వాతే ఉత్పత్తిపై దృష్టి సారించాలన్నారు. అనంతరం కొత్తగూడెం ఏరియాలోని అన్ని యూనియన్ ప్రతినిధులు, అధికారులు కొత్తగూడెం ఏరియాలో రక్షణపై తీసుకుంటున్న చర్యల గూర్చి మరి ఇకపై తీసుకోవాల్సిన చర్యలను గూర్చి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉమేష్. యం.సవర్కర్ డైరెక్టర్ (మైనింగ్), ఎస్.ఆనంద్ వాల్ (ఎలక్ట్రికల్), ఎస్. జి. బైసారే, డైరెక్టర్(మెకానికల్), డాక్టర్ జార్జ్ జాన్, ఇన్స్పెక్టర్ ఆఫ్ మైండ్స్ (ఓహెచ్), కమలేష్ కుమార్ వర్మ డిప్యూటీ డైరెక్టర్ (మైనింగ్), సనత్ కుమార్ పి డిప్యూటీ డైరెక్టర్ (మైనింగ్), దిలీప్ కుమార్ డిప్యూటీ డైరెక్టర్ (మెకానికల్), రాజీవ్ హెూమ్ ప్రకాష్ వర్మ డిప్యూటీ డైరెక్టర్ (ఎలక్ట్రికల్) గౌరవ్ లద్ధ డిప్యూటీ డైరెక్టర్ (ఎలక్ట్రికల్) సింగరేణి డైరెక్టర్ (పి అండ్ పి) జి.వెంకటేశ్వర్ రెడ్డి, జిఎం సేఫ్టీ కే.గురవయ్య, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్, ఏం సాలెం రాజు, జిఎం సేఫ్టీ కొత్తగూడెం రీజియన్ జె.కుమారస్వామి, యూనియన్ ప్రతినిధులు ఎండి.రజాక్, కే.రాములు, కే.ఆల్బర్ట్, వి.శ్రీనివాస్, వై.ఆంజనేయులు, శ్రీరంగ పవన్ కుమార్, అన్ని గనుల వర్క్ మై ఇన్స్పెక్టర్ ఏజెంట్లు మేనేజర్లు గ్రూప్ ఇంజనీర్లు సేఫ్టీ ఆఫీసర్లు ఫిట్ ఇంజనీర్లు ఎలక్ట్రికల్ సేఫ్టీ ఆఫీసర్లు పాల్గొన్నారు.

